శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## 11 వేల నర్మద బాల లింగాలకు అభిషేక పూజలు



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాస పర్వదినం సందర్భంగా మంగళవారం నర్మద నది నుంచి సేకరించిన 11 వేల నర్మద బాల లింగాలకు కుంకుమ పుంఢ్వ, పచ్చ కర్పూరం, గంగాజలం మొదలైన ద్రవ్యాలతో అభిషేక పూజలను ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** మంగళవారం కార్తీక మాసం ప్రారంభ తొలి రోజు కావడంతో భక్తులతో శివాలయాలు కిటకిటలాడాయి. కావలి పట్టణంలో వేంచేసి వున్న శ్రీ దుర్గా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి(కావలి శివాలయం) ఆలయంలో ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలు వెలిగించారు. ఆలయ వంశపారంపర్య అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ భక్తులకు సౌకర్యాలు కల్పించారు. వెంగళరావునగర్‌లోని శివాలయం, ముసునూరులోని శివాలయాలతో పాటు ప్రతి ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించి విశేష పూజలు నిర్వహించారు.

## వైభవంగా కార్తీకమాసం ప్రారంభం



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీకమాస ప్రారంభ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో స్వామివారికి ప్రధాన అర్చకులు సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏకముఖి నుంచి 14 ముఖములు గల రుద్రాక్షలతో ఏర్పాటు చేసిన సిద్ధమాలతో స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా మహిళలు భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలు వెలిగించి పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, హనుమారెడ్డి, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో స్వల్ప మార్పులు

**నెల్లూరు అర్బన్,నవంబర్14,ప్రభాతవార్త** బుధవారం ఉదయగిరిలో జరగవలసిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈ నెల 22వ తేదీకి వాయిదా పడిందని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు.కుల గణనకు సంబంధించి అధికారులు,స్టేక్ హోల్డర్స్‌కు శిక్షణ కార్యక్రమం ఉన్నందున,అల్ప పీడనం కారణంగా వాయిదా వేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఉదయగిరిలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఈ నెల 22తేదీన నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఉదయగిరి మండలంలోని గ్రామాలప్రజలు దీనిని గమనించి ఆ రోజు అర్జీలతో ఉదయగిరికి రావాలని తెలిపారు.ఈ నెల 17న దుత్తలూరులో జగరవలసిన జగనన్నకు చెబుదాం ఈ నెల 24వ తేదీకి,ఈ నెల 22న ఉలవపాడులో జరగాలిన్న జగనన్నకు చెబుదాం 27వ తేదీన జరుగుతుందని ప్రజలు ఈ మార్పును గమనించి ఆయా తేదీల్లో అర్జీలతో వచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ కోరారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలి




**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** మున్సిపల్ కార్మికుల సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం కావలి జాతీయ రహదారిపై నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. కార్యాలయ ఉద్యోగి రాజశేఖర్‌కు అర్జీ ఇచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. మున్సిపల్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందారన్నారు. రెండు సంవత్సరాలుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. ఇప్పటికే ముగ్గురు కమిషనర్లు మారి కొత్త కమిషనర్ వచ్చారన్నారు. ఈ సమస్యల్ని పరిష్కరించాలని ఈ కమిషనర్‌ని కూడా కోరడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండానే కమిషనర్లు మారిపోతున్నారన్నారు. కార్మికులకు పనిముట్లు లేవన్నారు. పుష్‌కార్డులు దెబ్బతిన్నాయన్నారు. చెత్త డబ్బాలు పగిలిపోయాయన్నారు. చెత్త బండ్లు నెట్టలేని స్థితిలో కార్మికులు వున్నారన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫామ్, కొబ్బరినూనెలు,సబ్బులు రెండేళ్లుగా ఇవ్వలేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటనలు వున్నప్పుడు కార్మికుల చేత ఎక్కువ సమయం పనులు చేయించుకుంటున్నారన్నారు. డైలీ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వలేదన్నారు. దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా కొత్త కమిషనర్ జోక్యం చేసుకొని కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే దశల వారి పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరికలు చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు కార్యదర్శి వై.కృష్ణమోహన్, నాయకులు బి.కృష్ణయ్య, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు తురక శీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, పరుసు జేమ్స్, కె.బాబు, శివకోటయ్య, శెట్టిపల్లి మాలకొండయ్య, మహిళా నేతలు పల్లిపాటి అనిత, టి.చెన్నమ్మ, నారాయణమ్మ, వెంకమ్మ తదితర కార్మికులు పాల్గొన్నారు.

## ప్రొవిజనల్ మెరిట్ జాబితా విడుదల

**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో జాతీయ ఆరోగ్య మిషన్ విభాగం కింద ఖాళీగా ఉన్న పోస్టులకు ఇటీవల ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల ప్రొవిజనల్ మెరిట్ జాబితాను విడుదల చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాధికారి పెంచలయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్టాఫ్ నర్స్, సపోర్టింగ్ స్టాఫ్ (ఎఫ్) పోస్టులకు ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ప్రొవిజనల్ మెరిట్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే, అభ్యర్థనలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి కార్యాలయంలో ఈనెల 15 నుంచి 16వరకు కార్యాలయ పనిదినముల్లో సాయంత్రం 5గంటలలోపు పరిశీలన పంపవచ్చున్నారు. మెరిట్ జాబితాను బుధవారం ఎస్పీఎస్ఆర్.ఏపీ.ఇన్/నోటీసు/రిక్రూట్‌మెంటు అనే వెబ్‌సైట్‌లో పొందపరచబడునని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# రసాభాసగా జిల్లా సాగునీటి సలహా బోర్డు సమావేశం

### ఈ నెల 20నుండి పెన్నా డెల్టాకు సాగునీటి విడుదల
### సుమారు 2లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు
### రైతు ప్రయోజనాల కోసం పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాం
### వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**నెల్లూరు అర్బన్,నవంబర్14,ప్రభాతవార్త** జిల్లాలో ఉన్న ప్రస్తుతం సాగునీటి వనరుల లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ రబీ సీజన్లో పెన్నా డెల్టా కింద సుమారు 2లక్షల ఎకరాల అయకట్టుకు సాగునీరు అందించేలా జిల్లా సాగునీటి సలహాబోర్డు సమావేశం నిర్ణయించినట్లు రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు.మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధ్యక్షతన జరిగిన జిల్లా సాగునీటి సలహా బోర్డు సమావేశంలో మంత్రి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జిల్లాలో సోమశిల,కండలేరు జలాశయాల ఆయకట్టు కింద మొదటి పంటకు సాగునీరు అందించేందుకు ఈ రోజు జరిగిన జిల్లా సాగునీటి సలహా బోర్డు సమావేశంలో పెన్నా,డెల్టా కింద ఉన్న సుమారు 2లక్షల ఎకరాలకు సాగునీటిని కేటాయిస్తూ కమిటీ తీర్మానించినట్లు తెలిపారు.నేడు వర్షభావ పరిస్థితుల కారణంగా ఈ సీజన్లో రిజర్వాయర్ల లోగాని,చెరువుల్లో గానీ ఉన్న నీటి లభ్యతను అంచనా వేసి త్రాగునీటి అవసరాలకు ఇబ్బంది లేకుండా ఉన్ననీటిని సమర్ధవంతంగా వినియోగించుకుంటూ రైతులకు అవసరమైన సాగునీరు ఈ నెల 20నుండి ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సమావేశం ప్రారంభంలో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయని,రైతాంగం నష్టపోకుండా అందరం కలిసి చర్చించి నిర్ణయం తీసుకుందామని తెలిపారు.జిల్లాకలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో వ్యవసాయ,జల వనరుల శాఖలను సమన్వయం చేస్తూ త్రాగునీటి అవసరాలను కూడా తీర్చుకుంటూ సాగునీటిని సమర్ధవంతంగాసద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని తెలిపారు.కొమర్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు 40శాతం మేర పూర్తి కావడం జరిగిందని,మిగిలిని పనులు త్వరగా పూర్తి చేయాలని నెల్లూరుగ్రామీణ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది.సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని,వ్యవసాయ,ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి రైతులకు అవసరమైన సాగు నీటిని విడుదల చేయాలని వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి కోరారు. జిల్లాలోని నీటియాజమాన్యం సంఘాల ప్రతినిధులు,రైతు సంఘాల ప్రతినిధులు చంద్రరాజు గోపాల్,పి.రాధాకృష్ణయ్య,శ్రీరాములు,తమ అభిప్రాయాన్ని తెల్పుతూ జిల్లాలో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యతను సుమర్ధవంతంగా వినియోగించుకొని రైతులకు అవసరమైన సాగునీటిని విడుదల చేయాలని,ప్రస్తుతం నారుమళ్లకు నీటిని విడుదల చేయాలని సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగింది.తొలుత ఇరిగేషన్ సోమశిల ప్రాజెక్టు,తెలుగు గంగ ప్రాజెక్టు ఎస్ఈలు ఆయా రిజర్వాయర్లలో ఉన్న నీటి లభ్యతను వివరించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,అప్కాస్ చైర్మనల్ అనీల్‌బాబు,నీటిపారుదల శాఖ ఎస్ఈ శ్రీపి కృష్ణమోహన్,తెలుగు గంగ ప్రాజెక్టు సి.ఈ కె.హరినారాయణరెడ్డి,సోమశిల ప్రాజెక్టు ఎస్ఈ వెంకట రమణారెడ్డి, నెల్లూరు,ఆత్మకూరు, కావలి,ఆర్‌డిఓ లు మాలోల, మధులత, శీనానాయక్,వ్యవసాయశాఖ జెడిలు సుధాకర్‌రాజు, జిల్లాలోని నీటి యాజమాన్య సంఘాల ప్రతినిధులు, రైతు సంఘాల ప్రతినిధులు,నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు. నూతన జడ్పి కార్యాలయంలో సాగునీటి సమావేశం జరుగుతున్న సమయంలో కార్యాలయం బయట కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పోలీసులు అరెస్టు చేయడం జరిగింది.అయన వెంట తెలుగుదేశం కార్యకర్తలు,నినాదాలు చేయడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని 5వ నగర పోలీస్‌స్టేషన్‌కు తరలిచడం జరిగింది.

## విజయసాయిరెడ్డికి స్వాగతం పలికిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు సిటీ,నవంబర్14, ప్రభాతవార్త** పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనే నిమిత్తం నెల్లూరుకు వచ్చిన వైయస్ఆర్ కాంగ్రెస పార్టీజాతీయ ప్రధానకార్యదర్శి, రాజ్యసభ సభ్యులు, రీజనల్ కోఆర్డినేటర్ విజయసాయిరెడ్డికి నెల్లూరుజిల్లా పార్టీ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సాదర స్వాగతం పలికారు.ఈ మేరకు నెల్లూరులోని గొలగమూడి రోడ్డులో ఉన్న వీపీఆర్ కన్వేన్షన్ సెంటర్‌కు చేరుకున్న విజయసాయిరెడ్డికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందించి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఉన్నారు. అనంతరం వివిధ అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి వెంట డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మేయర్



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్14,ప్రభాతవార్త** మనదేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశ వ్యాప్తంగా నవంబర్ 14వ తేదీన బాలల దినోత్సవాన్ని వేడుకగా జరుపుకుంటారని మేయర్ స్రవంతి జయవర్ధన్ తెలియజేశారు.స్థానిక మద్రాస్ బస్టాండ్ కూడలిలో జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలల వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దేశానికి ఎక్కువ కాలం ప్రధానమంత్రిగా సేవలందించిన నెహ్రూ తనదైన దార్శనికత,ముందు చూపుతో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించారని,చిన్నారులను ఆప్యాయంగా పలకరించే వారిని కానుకలు అందజేసి ప్రోత్సాహించేవారని తెలిపారు.చిన్న పిల్లలు కూడా పండిట్ నెహ్రూ అంటే గొప్ప అభిమానాన్ని చూపేవారని అందుకనే చాచా నెహ్రూ అని చిన్నారులంతఆ పిలిచేవారని మేయర్ తెలియజేశారు.నెహ్రూ లాంటి మహనీయుల ఆదర్శాలను గుర్తు చేసుకుంటూ,ఆచరించడం ప్రతిఒక్కరూ తమ బాధ్యతగా భావించాలని మేయర్ ఆకాంక్షించారు.

## మంత్రికి స్వాగతం పలికిన నేతలు



**నెల్లూరు సిటీ,నవంబర్14,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని గాంధీబొమ్మ సెంటర్లో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 70వ అఖిలభారత సహకార వారోత్సవ పతాకాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్,నుడా మాజీ చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్,ఎన్‌డిసిబ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్‌రెడ్డి,సహకార బ్యాంకు పాలకమండలి సభ్యులు సిబ్బంది హాజరైయ్యారు.,ఈ కార్యక్రమంలో మూలస్థానేశ్వర దేవాలయం చైర్మన్ లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి,నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు,కార్పొరేటర్ ఎస్ఆర్ ఇంతియాజ్,మైనార్టీ నాయకులు మున్వర్,హాజీ,నిశ్చల్ కుమార్‌రెడ్డి,అల్లంపాటి జనార్ధన్‌రెడ్డి,వడ్లమూడి చంద్రబాబు,సతీష్,సురేష్,కమల్,గంపా నరసింహారావు,పొట్టేపాలెం రవి,కిరణ్,కార్తీక్,రత్నయ్య,చుక్కల బాబ,సంజీవ,తిరుమల,అల్లాబక్షు,ఖలీల్,శ్రీను,వినోద్,వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం




**వెంకటాచలం, నవంబరు14ప్రభాతవార్త** వెంకటాచలం మండలంలోని పూడిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో చైతన్య జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారంబాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిజెడబ్ల్యూఎస్ జిల్లా కో ఆర్డినేటర్ చిదదల మునెమ్మ మాట్లాడుతూ బాలల హక్కులు సద్వినియోగం చేసుకున్నప్పుడే బాలల సమస్యలను నివారించవచ్చన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దివాకర్ బాలలకు బాలల దినోత్సవ వేడుకలను తెలిపారు. పాఠశాలను బాల్యవివాహితరహిత పాఠశాలగా చూడాలన్నారు. దీంతో పాటు ప్రతి ఒక్క విద్యార్ధి పాఠశాలకు రావాలని కోరారు. పాఠశాలకురాకుండా మానివేసిన వారిని గుర్తించి వారిని తిరిగి పాఠశాలకు తీసుకువచ్చే భాద్యతను అందరం కలసి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు భాగ్యలక్ష్మి, నాగమణి, లక్ష్మీ ప్రసన్న, ఆరోగ్య కార్యకర్త సులోచన,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాలను ప్రారంభించిన మంత్రి




**నెల్లూరు సిటీ,నవంబర్14,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 70వ అఖిలభారత సహకార వారోత్సవాలను మంత్రికాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు.తొలుత సహకార వారోత్సవాలలో పాల్గొనడానికి విచ్చేసిన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి ఎన్‌డిసిసి బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ,బ్యాంక్ అధికారులు సిబ్బంది స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషిస్తున్న సహకర రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. వారంరోజులపాటు నిర్వహించే ఈ సహకార వారోత్సవాలలో సహకార బ్యాంకుల సేవలను విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్యాంకు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు.సహకార బ్యాంకులకు పూర్వ వైభవం తీసుకొచ్చిన నేత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి అయితే, 195కోట్ల తో షేర్ క్యాపిటల్ కేటాయించి సహకార రంగానికి చేయూతనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.ముఖ్యమంత్రి చొరవతో నష్టాల బాటలో ఉన్న కర్నూలు,కడప సహకార బ్యాంకులు లాభాలబాటలో పడ్డాయని మంత్రి వివరించారు.నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకును లాభాలబాట పట్టించిన చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ,పాలకమండలి సభ్యులు, అధికారులను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇదే తరహాలో జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను బలోపేతం చేసి రాష్ట్రంలోనే జిల్లా ముందంజలో నిలిచేటట్లు కృషి చేయాలని కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కావలి శాససభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా సహకారశాఖ అధికారి సుధాభారతి,నాబార్డ్ జిఎం రవిసింగ్, ఎస్‌డిసిసి బ్యాంకు సీఈవో సుధాభారతి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, ముక్కాల ధ్వారకానాథ్, పాలకమండలి సభ్యులు, అధికారులు,రైతులు,సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ డిఆర్ జీవిత కథ పుస్తకావిష్కరణ గావించిన మృణాళిని



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త :** కావలి జవహర్ భారతి యంయం హాలులో విశ్వోదయ విద్యాసంస్థల రూపశిల్పి డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి జీవిత కథ పుస్తకావిష్కరణను మంగళవారం సిలికాంధ్ర యూనివర్సిటీ, కాలిఫోర్నియా తెలుగు విభాగపు అధిపతి డాక్టర్ టి.మృణాళిని చేశారు. కావలి విశ్రాంత ప్రధానోపాధ్యాయిని, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు చాకలకొండ శారద డాక్టర్ డిఆర్ జీవిత కథ పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా మృణాళిని మాట్లాడారు. డాక్టర్ డిఆర్ జీవిత కథ ఇంత వరకు వెలువడకపోవడం ఆశ్చర్యకరమనుకుంటున్న తరుణంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయిని శారద ఈ పుస్తకాన్ని రచించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ పుస్తకం ద్వారా డిఆర్ ఆదర్శపూర్వక జీవితాన్ని, విశ్వోదయ స్థాపన, వెనుక నడిచిన చరిత్ర అందరికి తెలిసే అవకాశం కలిగిందన్నారు. రచయిత్రి శారదను ప్రత్యేకంగా అభినందిస్తునన్నారు. ఈ విద్యాసంస్థ పూర్వ విద్యార్థినినైన తనకు ఆవిష్కరణ అవకాశం లభించడం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత్రి శారద మాట్లాడుతూ తన గురువు, బహుళ గ్రంథ రచయిత్రి వకుళాభరణం, లలితల చివరి కోరికైన ఈ పుస్తక రచన చేయడం తనకెంతో తృప్తినిచ్చిందన్నారు. విశ్వోదయ అంటే డాక్టర్ డిఆర్, డిఆర్ అంటే విశ్వోదయ అని ఆమె చెప్పారు. తనకు జన్మనిచ్చింది తల్లిదండ్రులైతే జీవితాన్ని ఇచ్చింది డిఆర్ అని కొనియాడారు. విద్యతో పాటు విలువలు, సామాజిక చైతన్యం నేర్పడం వల్లే సమాజం కోసం పనిచేసే స్ఫూర్తి కలిగిందన్నారు. తాను రచించిన ఈ పుస్తకాన్ని తన మిత్రురాలు మృణాళిని చేతుల మీదుగా ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. ఈ అవకాశాన్ని ఇచ్చిన రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ జె.కృష్ణప్రసాద్‌బాబు, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ డిఇ రావి కోటిరెడ్డి, బామా వ్యవస్థాపకులు లేబాకుల సుధాకర్‌రెడ్డి, డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ ద్వారా జ్ఞానాభివృద్ది

**జలదంకి, నవంబర్ 14, ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు అనునిత్యం గ్రంధాలయకు వెళ్ళి పుస్తక పఠనం చేసి తమ జ్ఞానాన్ని వృద్ధి చేసుకోవాలనీ జలదంకి గ్రంధాలయాధికారిని విజయలక్ష్మి పేర్కొన్నారు. 56 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను స్థానిక లైబ్రరి లో ప్రారంభం అయ్యాయి. ఈ నెల 20 వ తేది వరకు జరిగే ఉత్సవాలను పురస్కరించుకుని మొదటి రోజు మంగళవారం నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా చేపట్టారు. ముందుగా చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ప్రాధమిక పాఠశాల విద్యార్థులకు దేశ తొలి ప్రధాని నెహ్రూ గూర్చి వివరించారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## షిఫ్ట్ ఆపరేటర్ రిలే నిరాహార దీక్ష



**మనుబోలు, నవంబర్ 14, ప్రభాతవార్త :** మండలంలోని వీరంపల్లి ఎపిఎస్‌డిసిఎల్ సబ్ స్టేషన్ వద్ద షిఫ్ట్ ఆపరేటర్ చిట్టేటి భానుచందర్ మంగళవారం ఉదయం రిలే నిరాహార దీక్ష కు కూర్చొన్నాడు. తనను వీరంపల్లి సబ్ స్టేషన్ నుండి అన్యాయంగా అక్టోబర్ 23 వ తేది నుండి విధుల నుండి తప్పించినందుకు నిరసనగా ఈఈ, డిఈ లపై ఎస్సీ ఎస్టీ కేసులను నమోదు చేయాలనీ రిలే నిరాహార దీక్ష చేస్తున్నట్లు భానుచందర్ తెలిపారు. ఈ మేరకు ఎస్పీకి, కలెక్టర్‌కు, ఎస్పై కు రిజిష్టర్ పోస్టు ద్వారా ఈఈ, డిఈ లపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలనీ ఫిర్యాదు చేశానని, అందుకు నిరసన ఈ రిలే నిరాహార దీక్ష చేపట్టినట్లు భానుచందర్ తెలిపారు. తనకు న్యాయం జరిగేంతవరకు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తానని భానుచందర్ మీడియాకు తెలిపాడు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరాలి



**వరికుంటపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త :** విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాలను ఎంచుకొని, ఉన్నత స్థాయికి చేరాలనీ మండల విద్యాశాఖాధికారి షేక్ షావుద్దీన్ అన్నారు. మంగళవారం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅధిధిగా పాల్గొన్న ఎంఈఓ షావుద్దీన్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పిల్లలే రేపటి నవ భారత నిర్మాతలనీ, వారి బంగారు భవిష్యత్తు అత్యుత్తమంగా ఉండాలన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యాక్రమాలు అలరించాయి. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యమ్రములో ఎంఈఓ-2 రమణయ్య, ఉపాధ్యాయులు ఎస్.కె.మౌలాలి, కె.సుజాత కుమారి, సుభద్ర, కె.సుజాత, సిహెచ్ జయశ్రీ, సిహెచ్‌శ్యామల, సిబ్బంది పోలుబోయిన ఉప్పు కొండయ్య యాదవ్, డి. శ్రినివాస్, డి.వెంకటేశ్వర్లు, ఎ.రంగయ్య, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా జగన్‌పాలన



**వరికుంటపాడు, నవంబర్ 14, ప్రభాతవార్త :** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతుందనీ మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్, వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామా ంజనేయులు అన్నారు. మండలంలోని వేంపాడు సచివాలయ పరిధిలో సర్పంచ్ తాతపూడి విజయమ్మ, ఎంపిపి గవదకట్ల వెంకటలక్ష్మమ్మ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎఎంసి చైర్మన్ అలీ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు, వైద్యానికి ప్రజలెవ్వరు ఇబ్బంది పడకూడదనే ధ్యేయంతో నాడు నేడు పనులు ద్వారా పాఠశాలలో మౌళిక వసతులు కల్పించి, కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేశారనీ, అలాగే అమ్మవడి, జగనన్న విద్యా దివెన, జగనన్న వసతి దివెన, జగనన్న గోరుముద్ద వంటి కార్యాక్రమాలతో విద్యార్థులకు అండగా నిలిచారన్నారు. అలాగే పేదల వైద్యం ప్రభుత్వం భాధ్యత గా భావించిన జగనన్న కుగ్రామాల్లో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో సైతం ఇద్దరు వైద్యాధికారులను నియమించడమే కాకుండా 24 గంటలు వైద్య సేవలందేలా చర్యలు తీసుకున్నారనీ, జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల గడప వద్దకే వైద్య సేవలను అందించిన ఘనత ఒక్క జగనన్న కే దక్కుంతుందన్నారు. రాష్ట్రంలో 16 మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేశారన్నారు. అలాగే మన రాష్ట్రంలో ఒక్కసారే 10 ఫిషింగ్ హార్బర్ లను, 4 పోర్టులను నిర్మించారన్నారు. 16 వేల కు పైగా సచివాలయాలను నిర్మించడమే కాకుండా ఆ వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పరిపాలన తీసుకువ చ్చారన్నారు . పేద ప్రజల బతుకులు మారాలంటే తప్పక ఏపి వైఎస్ జగన్ కావాలనీ, ప్రజలందరూ తిరిగి జగనన్నకే పట్టం కట్టాలనీ కోరారు. ప్రభుత్వం ద్వారా ఆ సచివాలయానికి అందిన అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయిం చిన నిధుల డ్యాస్ బోర్డు ను ప్రారంభించారు. అనంతరం వెంగమాంబపురం లో వైసిపి జెండాను నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో ఈఓఆర్డి సికిందర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వైకాపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జిలాని భాష, వేంపాడు ఉపసర్పంచ్ గడ్డి నరేష్, నేతలు గవదకట్లమల్లికార్జున, బొల్లా మురళి, చెనికల ఆవులయ్య, తాతపూడి అబ్బు లేమ్, దారపనేనిచెన్నరాయుడు, రాయవరపు మధు, చెన్నకేశవులు, మహేంద్ర, పెండ్యాల తిరుపతయ్య, సర్పంచ్‌లు పేర్నంపాటి పెద్దమౌలాలి, ఎర్రమల ప్రభాకర్, ఉండేలా సుబ్బారెడ్డి, శేషం నాగభూషణం, స్థానిక ప్రజలు, నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్‌లో బాలల దినోత్సవం

**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం :** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో ఉన్న మాగుంట సుబ్బరామిరెడ్డి స్పాస్టిక్ సెంటర్లో బాలల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మొదట దేశప్రధానిగా జాతి గౌరవించదగ్గ వ్యక్తిగా ఉందని స్పాస్టిక్ సెంటర్ అడ్వైజర్ దాసరి రాజేంద్రప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో బలరామయ్యానాయుడు, పర్వీన్, గురునాధరావు, తదితరులు పాల్గొన్నారు.

## దిశ యాప్‌తో ప్రాణరక్షణ



**వింజమూరు, నవంబర్14, ప్రభాతవార్త :** దిశ యాప్‌తో ప్రాణరక్షణ కలుగుతుందని వింజమూరు ఎస్ఐ సి.హెచ్.కోటిరెడ్డి తెలిపారు. మంగళవారం వింజమూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ దిశయాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఆపదలో ఉన్న సమయంలో ఎలా ప్రాణ రక్షణ పొందవచ్చో తెలిపారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడంతో యాప్ రక్షణ కవచంగా నిలుస్తుందన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా జరగరాని సంఘటన ఎదురయితే దిశ యాప్‌ద్వారా ఫోన్ చేస్తే వెంటనే ఆసమీప ప్రాంతంలో పోలీస్‌యంత్రాంగం చేరుకొని ప్రమాదం నుండి కాపాడతారన్నారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్స్ సుల్తాన్, రాజ్యం, హోంగార్డులు వెంకటేశ్వర్లు, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**వింజమూరు, నవంబర్14, ప్రభాతవార్త:** వింజమూరులోని మాశిలామణి వైద్యశాలలో భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని, దాంతో ఆయన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. నేటి బాలలే రేపటి భావిభారత పౌరులుగా ఉంటారని అలాంటి బాలలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారన్నారు. వారి పెరుగుదల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలన్నారు. నేడు చిన్నపిల్లలకు సెల్‌ఫోన్‌లు ఇవ్వడం వలన భవిష్యత్తులో వారికి కొన్ని అనర్ధాలు ఆరోగ్యపరంగా కలుగుతాయన్నారు. అనంతరం వెల్‌బేబీషో నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో డాక్టర్ ప్రశాంత్, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## వింజమూరులో ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



**వింజమూరు, నవంబర్14, ప్రభాతవార్త:** వింజమూరులోని గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ నల్లగొండ్ల సృజన, కాంగ్రెస్‌పార్టీ నాయకులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమీపంలోని బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులతో పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ నల్లగొండ్ల సృజన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారమన్నారు. గ్రంథాలయాల వలన ఎందరో ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. ఇక్కడ విజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత శిఖరాలకు అవలీలగా చేరుకున్నారన్నారు. పుస్తకపఠనంలో ఉన్న తృప్తి మరెందులోను లేదన్నారు. నేడు సాంకేతికత పెరిగినా, కంప్యూటర్లు వచ్చినా గ్రంథాలయాల ప్రత్యేకతను కాదనలేరన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలన్నారు. అనంతరం గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు . పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు.

## అఖిలభారత సహకార సంఘ వారోత్సవాలు



**వింజమూరు, నవంబర్ 14, ప్రభాతవార్త:** వింజమూరులోని సహకార సంఘ కార్యాలయంలో మంగళవారం 70అఖిలభారత సహకార సంఘ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో సహకార సంఘ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి 7రంగులతో కూడిన జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార జెండాలోని ఎరుపు సభ్యుల కార్యదీక్షకు, నారింజరంగు సభ్యులంతా స్నేహభావంతో ఉండడానికి, పసుపు రంగు సభ్యుల శాంతి స్వభావానికి , ఆకుపచ్చ సంఘం ఆర్థిక పుష్టితకు, నీలంరంగు సభ్యుల పవిత్రమైన మనసుకు, నీలి ఊదారంగు సభ్యుల్లో తారతమ్యం లేకుండా సమానత్వం కలిగి ఉండాలని, ఊదారంగులో సభ్యులంతా నీతి , నిజాయితీ కలిగి ఉండడమని, ఈ ఏడు రంగుల విశిష్టతన్నారు. తమ సంఘంలో రైతులకు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వాలని, స్వల్పకాలిక రుణాల కింద ఇప్పటికే ఆరుకోట్లు , దీర్ఘకాలిక రుణాలు 2కోట్లు , ఇతర రుణాలు 3కోట్లు అందించామన్నారు. అతి తక్కువ వడ్డీతో హౌస్‌మార్ట్‌గేజ్ లోన్, కనస్ట్రక్షన్ లోన్‌లు ఇస్తారన్నారు. సంఘంలో బంగారు పై రుణాలు అందిస్తారన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ ఆనంగి రాజేష్, సిఇఒ మేకల రమణయ్య, సంఘ సిబ్బంది ముక్కామల శ్రీనివాసులురెడ్డి, గని రాధిక తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు పశు ఆరోగ్య కార్డులు పంపిణీ



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశు వైద్యశాలలో మంగళవారం పాడి రైతులకు ప్రభుత్వం ద్వారా మంజూరైన పశు ఆరోగ్య కార్డులను పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలో మొత్తం 9527 పశు ఆరోగ్య కార్డులు మంజూరయ్యాయన్నారు. పాడి రైతులు ఆస్పత్రికి వచ్చే సమయంలో తప్పనిసరిగా ఈ కార్డు తీసుకుని వచ్చి పాడి పశువుకు కావాల్సిన సేవలను పొందాలన్నారు. వ్యాక్సినేషన్ అటల్ నివారణ మందు, మినరల్ మిక్చర్, తదితర వాటిని పాడి రైతు పొందినప్పుడు ఈ కార్డులో నమోదు చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర సమయాల్లో 1962 అంబులెన్స్ సేవలను పాడి రైతులు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ సజ్జాద్ అహ్మద్, రైతులు ఉన్నారు.

## కేంద్ర రాష్ట్రాల్లో రాజ్యాంగ బద్ధంగా పాలన సాగడం లేదు



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా పరిపాలన కొనసాగడం లేదని అఖిలపక్ష నేతలు పేర్కొన్నారు. కోవూరులోని బజార్ సెంటర్ నుంచి స్థానిక తాలూకా ఆఫీస్ వరకు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో మంగళవారం భారీ ర్యాలీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వాన్ని మాస్కులు కావాలని అడిగినందుకు దళితుడైన డాక్టర్ సుధాకర్‌ను పిచ్చివాడిగా మార్చివేసిందన్నారు. రాజ్యాంగ వ్యతిరేక జీవోలను హైకోర్టు కొట్టివేస్తే జడ్జిలను సైతం బెదిరిస్తున్నారన్నారు. జడ్జి రామకృష్ణ మీడియా ముందుకు వచ్చి మాట్లాడినందుకు వారి కుటుంబాన్ని చిత్రహింసలకు గురి చేస్తున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంతబాబు తన కారు డ్రైవర్‌ను చంపి శవాన్ని ఇంటికి పంపించినా ఈ ప్రభుత్వంలో ఇసుమంతైనా స్పందన లేదన్నారు. నియోజకవర్గంలో సహజ వనరులను దిగమింగుతూ అడిగిన వారిపై దాడులు చేస్తూ నాన్ బెయిలబుల్ కేసులు పెడుతున్నారన్నారు. ప్రజలు ఎమ్మెల్యేగా సేవ చేయమని అధికారమిస్తే అభివృద్ధిని పక్కనపెట్టి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహస్తున్నారన్నారు. కావలిలో ఆర్టీసీ డ్రైవర్‌పై దాడులు చేసినా ఎమ్మెల్యేగానీ, ముఖ్యమంత్రిగానీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అటువంటి వారిపై కేసులు పెట్టించడమే ఈ ప్రభుత్వాలకు పరిపాటిగా మారిందన్నారు. ర్యాలీ అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఇలియాజ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం, జనసేన, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్. రమణయ్య, కామేశ్వరరావు, యస్థాని, శేషయ్య, ఎస్‌కే బాబు, విజయ్‌కుమార్, చాన్‌బాషా, న్యాయవాది దయాకర్, సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, హరిరెడ్డి, సిరాజ్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## వైద్యానికి దూరమైన పేదలు



**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం :** నేను అధికారంలోకి వస్తే పేదలకు ఉచితంగా వైద్యాన్ని చెప్పిన జగన్ మాట తప్పడంతో పేదలు ప్రజలు వైద్యానికి దూరమయ్యారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు ఆవేదన వ్యక్తంచేశారు. మంగళవారం నగరంలోని 46, 47వ డివిజన్లలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని 47వ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మ్యుఅతిథిగా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వయం ఉపాధికోసం చంద్రబాబు మహాశక్తి పథకం ద్వారా ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం అనే నాలుగు పథకాలకు టీడీపీ అధికారంలోకి వస్తానే అమలు చేస్తారని తెలిపారు. జగన్ ఐప్యాక్‌తో కలిసి ఎలాగైనా అధికారంలోకి రావాలనే ఆలోచనతో పకడ్బందీగా దొంగ ఓట్లును తయారు చేసుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో దళితులకు పూర్తిగా రక్షణ కరువైందని, న్యాయవాదులకు రక్షణ లేదంటే, జగన్ ఎంతటి దుర్మార్గుడో అర్థం చేసుకోవచ్చున్నారు. అక్రమ కేసులు, దాడులు, హత్యలతో రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాడని దుయ్యబట్టారు. అబద్ధపు హామీలతో తప్పుడు ప్రచారాలతో అధికారంలోకి వచ్చాడని, వెయ్యి దాటితూ వైద్యఖర్చు ప్రభుత్వానిదేనని మాట తప్పాడన్నారు. జగన్ పాలనతో రాష్ట్రం విలయతాండవం చేస్తోందన్నారు. రాష్ట్రం గాడిలో పడాలంటే చంద్రబాబుని సీఎంని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట భాస్కర్, సిద్ధకళాచారి, మునిశేఖర్, కోటపాటి రాజ, రెహమాన్, పద్మబాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక దశ నుంచి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



**కోవూరు, నవంబరు14 ప్రభాతవార్త :** ప్రాథమిక దశ నుంచి విద్యార్థులు గ్రంథాలయంలో పుస్తక పఠనం చేయడం అలవాటు చేసుకుంటే మేదస్సు మరింత పదును పడుతుందని ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి అన్నారు. కోవూరులోని శాఖా గ్రంథాలయంలో సోమవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెహ్రూకు చిన్నపిల్లలంటే మహా ఇష్టమని అందుకు గానూ తన జన్మదినోత్సవాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవాలని ఆశించారన్నారు. అందుకు గానూ ప్రతి సంవత్సరం నవంబర్ 14వ తేది బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. త్వరలో ఈ లైబ్రరీకి సంబంధించి 40 లక్షల వ్యయంతో నూతన భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి గ్రామంలో డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసి తద్వారా సాంకేతిక అంశాలను వారి ముంగిటకు తెచ్చి అవకాశం ఏర్పడిందన్నారు. విద్యార్థులు ఈ డిజిటల్ లైబ్రరీ సేవలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ లైబ్రరీ నిర్మాణానికి తమ తండ్రి పచ్చిపాల శంకర్‌రెడ్డి పేరు మీద 5 లక్షల రూపాయలను విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఆయన పేరు మీద నూతన గ్రంథాలయాన్ని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు ఈ వారం రోజుల పాటు ప్రతి విద్యార్థి పుస్తకాలు చదివి తమ జ్ఞానాన్ని మరింత పెంపుదల చేసుకోవాలని లైబ్రేరియన్ జె. సురేంద్రరెడ్డి తెలిపారు.. ఈ కార్యక్రమంలోపాఠకులు సత్యనారాయణ, చంద్రశేఖర్ స్వాములు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణారెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయియశ్వంత్ రెడ్డి, జగదీష్ స్వామి్, తదితరులు ఉన్నారు.

## అభిషేక పూజల్లో పాల్గొన్న ఏఎంసీ చైర్మన్



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మంగళవారం కార్తీకమాస ప్రారంభ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిర్వహించిన అభిషేక పూజల్లో కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి పాల్గొని ప్రత్యేక అభిషేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆలయానికి ఎంతో విశిష్టమైన చరిత్ర ఉందని, అటువంటి దేవాలయంలో అభిషేక పూజల్లో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బరామయ్య స్వామి, శేఖర్‌స్వామి, వంశీ స్వామి, మురళీస్వామి, సుబ్బారావుస్వామి, జగదీష్ స్వామి, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఉదయగిరిలో దిశా యాప్ నిర్వహణ



**ఉదయగిరి, నవంబర్14, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్లో ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి దిశా యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ గిరిబాబు సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బస్టాండ్ సెంటర్లో మహిళల నుండి, విద్యార్థుల నుండి ఉదయగిరికి పనుల నిమిత్తం వస్తున్న ప్రజల నుండి దిశ యాప్‌ను వారి మొబైల్ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయించడంజరిగిందని తెలిపారు. దిశ యాప్ గురించి మహిళలకు, ముఖ్యంగా విద్యార్థినిలకు వివరించి దిశ యాప్ యొక్క ఆవశ్యకతను తోటి వారికి తెలియజేసి వారి చేత కూడా యాప్‌ను డౌన్ లోడ్ చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రశాంత్, సుబ్బయ్య, మహిళా కానిస్టేబుల్లు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## శ్రీభవితా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిల్డన్స్‌డే



**ఉదయగిరి, నవంబర్14, ప్రభాతవార్త :** ఉదయగిరిలోని శ్రీ భవితా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే రకరకాల కార్యక్రమాలు నిర్వహించి చిల్డన్స్ డే నిర్వహిం చుకోవడానికి గల కారణాలను వివరిస్తూ భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు ఆయనకు అమితమైన, ఇష్టంగా ఉండే పిల్లల కొరకు ఆయన పుట్టిన రోజును చిల్డన్స్‌డేగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ భవితా స్కూల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో గడ్డం ఆధ్య, ఇర్ఫాన్, మొదలగు విద్యార్థులు నిర్వహించిన ఆటపాటలు, విద్యార్థు లకు, తోటి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను సంతోష పరిచాయని స్కూల్ ప్రిన్సిపల్ తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులు, టీచర్లు బ్లూ కలర్ డ్రస్ వాడుతూ స్కూల్ వాతావరణాన్ని ఆహ్లాదకరంగా మార్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో నవంబర్22వ తేదీ కలెక్టర్ కార్యక్రమం

**ఉదయగిరి, నవంబర్14, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో నవంబర్ 15వ తేదీ జరగాల్సిన జగనన్నకు చెబుదాం కలెక్టర్ కార్యక్రమం రద్దు అయినట్లు ఎంపిడివో డి.ఈశ్వరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 15వ తేదీ జరగాల్సిన కలెక్టర్ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేశామని కానీ వాతావరణశాఖ రెండు రోజులపాటు తుఫాను హెచ్చరికలు చేసిన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలపడం జరిగిందని తెలిపారు. ఇదే కార్యక్రమం నవంబర్ 22వ తేదీ ఉదయగిరి ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఉదయగిరి మండల చుట్టు పక్కల గ్రామాల ప్రజలు కార్యక్రమం యొక్క తేదీని గుర్తించి నవంబర్ 22వ తేదీ తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి జిల్లా కలెక్టర్‌గానికి సంప్రదించాలని ఆమె తెలిపారు.

## ఉదయగిరిలో ఘనంగా గ్రంధాలయ వార్షికోత్సవ ఉత్సవాలు



**ఉదయగిరి, నవంబర్14, ప్రభాతవార్త :** ఉదయగిరి మండలంలోని గ్రంధాలయంలో 56వ జాతీయ గ్రంధ మహోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు గ్రంధాలయ భాండాగారి ఎస్‌కె ఫజరుల్లా తెలిపారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరీ కుమార్‌రాజు ఆదేశాల మేరకు నవంబర్ 14 నుండి నవంబర్ 20వరకు వారంరోజులపాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకేశవులు చేతులమీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ పిల్లలతో చిల్డన్స్‌డే కార్యక్రమం నిర్వహించి వారికి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉన్నతపాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు తగు ప్రాధాన్యతను కల్పించిన ఎన్టీఆర్



**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం :** స్వర్గీయ నందమూరి తారకరామారావు, చంద్రబాబునాయుడులు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలోనే గిరిజనులకు అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ, వారికి సామాజికంగా, విద్య, ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలుగుదేశం పార్టీ ఎస్టీసెల్ అధికార ప్రతినిధి పి నవీన్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో నవీన్ విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా టీడీపీ హయాంలో ఎస్టీ కాలనీల్లో సిమెంటు రోడ్లు వేసి మౌళిక వసతులు కల్పించారన్నారు. టీడీపీ గిరిజనుల కోసం అమలు చేస్తున్న 16సంక్షేమ పథకాలను వైసీపీ ప్రభుత్వం రద్దు చేసిందని ఆయన ఆరోపించాడు. అందరికీ ఇళ్ళ నిర్మాణానికి రూ. 2లక్షలు ఇస్తే, దాంతోపాటు ఎస్సీ, ఎస్టీలకు మాత్రం ఇళ్ల నిర్మాణం కోసం అదనంగా రూ.2లక్షల 50వేలు అందించిన ఘనత చంద్రబాబుదన్నారు. ఐటీడీఏ ప్రాజెక్టుని చంద్రబాబు ఏర్పాటు చేసి యానాదుల సంక్షేమ కోసం వారికి నిధులను అందించి ఆదుకున్నాడని నేడు వైసీపీ ఆ నిధులను కూడా దారి మళ్ళించిందని ఆయన ఆవేదన వ్యక్తంచేశాడు. గిరిజన యువత కోసం 90శాతం సబ్సిడీతో కూడిన రుణాలను ఈ ప్రభుత్వం తొలగించి గిరిజనుల బతుకులను ఛిద్రం చేస్తోందని ఆరోపించాడు. టీడీపీ హయాంలో జరిగిన మేలు, వైసీపీ హయాంలో జరుగుతున్న నష్టాన్ని అందరికి వివరించి వారిని చైతన్యం చేసి టీడీపీ గెలుపుకు కృషి చేయాలని గిరిజన నాయకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీరిగల నవీన్ చెలంచర్ల సునీల్, కత్తి ఆదిశేషయ్య, ఏ సుధాకర్, యాకసిరి వెంకటరమణయ్య, టి శశికుమార్, గజ్జల చన్నకేశవ. కుదుముళ్ళ గోపాల్, చెంబేటి కొట్టయ్య, పోతురాజు రవి, దాసరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూడండి- జగనన్నను ఆదరించండి



బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త నాలుగున్నార సంవత్సరాలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమపథకాలను చూపి ప్రజలు మరోసారి ఆయనను ఆదరించాలని వైసిపి టౌన్ అధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. శాంతినగర్ సచివాలయం పరిధిలోని 7,8 వార్డుల కౌన్సిలర్లు షేక్ .షకిలాబేగం, పఠాన్ నస్రీన్ ఆధ్వర్యంలో ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న సందర్భంగా వారు మొదట జెండాను ఆవిష్క రించారు. అనంతరం సచివాలయంలో జగన్‌మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాల బోర్డును ఆవిష్క రించారు. నాలుగున్నార సంవత్సరాలలో శాంతినగర్ సచివాలయం పరిధిలో 33 కోట్ల రూపాయాలు జగన్ మోహన్‌రెడ్డి బటన్ నొక్కి పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు ఇచ్చారని వారు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి చేసిన సంక్షేమపథకాలు చూసి ఆయనను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని ఆదరించాలని వారు కోరారు. అనంతరం కౌన్సిలర్ షేక్.షకిలా బేగం మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ఇంత వరకు ఇన్ని కోట్ల రూపాయాలు సంక్షేమపథకాలు అమలు చేసిన వారు లేరని ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే అది సాధ్యమని అన్నారు. మ్యానిపెస్టులో ప్రకటించిన ప్రతి పథకాన్ని అమలు చేయడం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వం ఏమి చెసిందో ఒక్కసారి ప్రజలు ఆలోచించి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదరించాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి కౌన్సిలర్లు శివకుమార్‌రెడ్డి, రహమత్‌భాషా, రాచూరు సత్యనారాయణ, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్. ఇర్షాద్, బాబు, మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ . చిన్నాల్లాబక్ష, వైసిపినాయకులు పఠాన్ మహబూబాషా, డాక్టర్ అల్లాబక్ష, ఇలియాజ్ , వైసిపినాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలింటర్లు పాల్గోన్నారు.

## ప్రజా రక్షణ భేరి గోడ పత్రిక ఆవిష్కరణ



**బిట్రగుంట, నవంబరు 14 ప్రభాతవార్త** లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం ఈ నెల 15వ తేదిన సిపియం పార్టీ విజయవాడలో చేపట్టిన ప్రజా రక్షణ భేరి చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపియం మండల కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్లా నరహరిలు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన బోగోలు సిపియం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చలో విజయవాడ ప్రజారక్షణ భేరి గోడపత్రికను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని విభజించి పది సంవత్సరాలు పూర్తయిందని విభజన నేపధ్యంలో బిజెపి నేతలు ప్రత్యేక హోదా, పోలవరం జాతీయ ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ, రామా యపట్నం మేజర్ పోర్టు, రాజధాని నిర్మాణం, రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్యాకేజి, కేంద్ర సంస్థల ఏర్పాటు, విశాఖ రైల్వే జోన్ వంటివి తాము అధికారంలోకి రాగానే ఈ హామీలన్ని అమలు చేస్తామని వాగ్దానాలు చేశారని అయితే వీటిలో ఏ ఒక్కటి అమలు చేయకుండా రాష్ట్ర ప్రజల్ని నిట్టనిలువునా మోసం చేశారని విమర్శించారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి గుండెకాయలాంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణకు సిద్ధమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి ఇలావుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన కూడా కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేస్తూ కృష్ణపట్నం, గంగవరం పోర్టులు, రాష్ట్ర ప్రజల సంపదను ఒక్కొక్కటిగా అదానికి అప్పజెప్పుతున్నారన్నారు. రాష్ట్రానికి విభజన హామీలు అమలు చేయకుండా మభ్యపెడుతున్నా అడిగే దమ్ము, ధైర్యం లేదన్నారు. 151 మంది ఎమ్మెల్యేలు వున్నా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని నిలదీయడంలో తన అసమర్ధతను చాటుకుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర శక్తుల ఐక్యత కోసం సిపియం తలపెట్టిన ప్రజా రక్షణ భేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## విశ్వనాధరావుపేటలో సంక్షేమ పథకాల పట్టిక ఆవిష్కరణ



బిట్రగుంట, **నవంబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలో విశ్వనాధ రావుపేట బిట్ 1 సచివాలయంలో మంగళవారం సంక్షేమ పథకాల లబ్దిదారుల పట్టికని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ గండూరు మంజుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్దిదారుల పట్టిక ఆవిష్కరణ అనంతరం రాష్ట్రానికి మళ్లీ జగనే ముఖ్యమంత్రి ఎందుకు కావాలో వక్తలు వివరించారు. పంచాయతీలో డిబిటి, నాన్ డిబిటి ద్వారా ఎంత మంది లబ్దిదారులు ఎన్ని కోట్ల రూపాయలు లబ్ది పొందారో వారు వివరిస్తూ గతంలో ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా సంక్షేమ పథకాల్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా సచివాలయ, వాలంటీర్ల విధానం ద్వారా పార్టీలకతీతంగా లబ్దిదారులకు అందించిన దాఖలాలు లేవన్నారు. ఈ సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగాలంటే ఈ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత వుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్, ఎంపిటిసి సభ్యులు మద్దిబోయిన పద్మ, ఎ.కె.సుందర్‌రాజ్, మండల వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, పార్టీ నేత గండూరు శ్రీనివాసులు, గృహ సారధులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ, స్వయం సహాయక బృందాల సభ్యులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలి



కావలి రూరల్, నవంబరు 14 ప్రభాతవార్త సమాజంలో విద్యార్థులు, యువత పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సంపదను పెంపొందించుకోవాలని లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి తెలిపారు. కావలి వెంగళరావునగర్‌లోని ప్రభుత్వ శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఎస్.సునీత ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. మొదటి రోజు భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాలకొండారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తరచుగా గ్రంథాలయాలను సందర్శించి జ్ఞాన సంపదను పెంపొందించుకోవడమే కాకుండా యువత పోటీ పరీక్షలకు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రంథాలయ అధికారిణి ఎస్.సునీత మాట్లాడుతూ విద్యార్థులను వారి తల్లిదండ్రులు వేసవి సెలవుల్లో గ్రంథాలయాలకు పంపే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ప్రజలు గ్రంథాలయలకు వచ్చి పురాణాలు, దేశ చరిత్ర, విజ్ఞాన శాస్త్రాలను చదివి మంచి పౌరులుగా ఎదగాలన్నారు. ఈ వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం చాచా నెహ్రూ గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, గ్రంథాలయ సిబ్బంది డి.ఈశ్వరయ్య, బిడిసిఎల్ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## ఘనంగా రెయిన్‌బో స్కూల్‌లో చిల్డ్రన్స్‌డే సంబరాలు



బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెంలోని రెయిన్‌బో స్కూల్‌లో చిల్డ్రన్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. డైరక్టర్ టి.చిట్టిబాబు నేతృత్వంలో ఈకార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా డైరక్టర్ చిట్టిబాబు మాట్లాడుతు బాలల దినోత్సవం అంటే పిల్లలు ఎంతో ఆనందంతో ఆటలాడు కుంటారని అన్నారు. పిల్లలు చిన్నతనం నుండి కేవలం చదువుకే కాకుండా క్రీడాలకు కూడా ప్రాధన్యత ఇవ్వాలని తద్వారా వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించ వచ్చునని చదువులో కూడా బాగా రాణిస్తారని చెప్పారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. స్కూల్ యాజమాన్యం, స్టాఫ్ సొంతంగా విద్యార్ధులకు విందు బోజ నం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అడ్వైజర్ కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## కొండబిట్రగుంటలో బాలల దినోత్సవం



**బిట్రగుంట, నవంబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెహ్రూ చిత్రపటానికి మండల విద్యాశాఖాధికారులు పి.ఎల్.నరసింహరావు, యం.జయ మ్మలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు యం.ప్రసాదరావు ఏర్పాటు చేసిన జన్మదీవెన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. పాఠశాలలో మొక్కలు నాటడంతో పాటు నవంబరు 14వతేదిన జన్మించిన ఉప్పుటూరు సుస్మిత అనే విద్యార్థినిని ఆశీర్వదించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయులు యం.ప్రసాదరావు, సహఉపాధ్యాయినిడేగా విజిత, విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటిబాలలే రేపటి పౌరులు



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త** నేటి బాలలే రేపటి పౌరులు అని డాక్టరేట్ అవార్డు గ్రహీత చీదరాల చెన్నయ్య అన్నారు. దగదర్తి మండలం నారాయణపురం (దక్షణమిట్ట) పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదరాల చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జవహర్‌లాల్ నెహ్రూ రేపటి దేశం బాగుండాలని నేటి బాలలే రేపటి పౌరలని అన్నారని తెలిపారు. అనంతరం క్విజ్, వ్యాసరచన వకృత్వ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మల కల్పన, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరీ, సచివాలయం వాలింటరీ గుంజి మేఘన, యం.గోవర్ధన్, గ్రామపెద్దలు పాల్గోన్నారు.

## 16న బోగోలు మండల మీట్

**బిట్రగుంట, నవంబరు 14 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 16వ తేదిన మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మేకల సుజాత అధ్యక్షత నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆయన ఆదేశించారు.

## బ్రాహ్మణక్రాకలో హిందూ ధార్మిక సమ్మేళనం



**జలదంకి, నవంబరు 14 ప్రభాతవార్త** జలదంకి మండలం బ్రాహ్మణక్రాకలో మంగళవారం హిందూ ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. స్థానిక రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి దేవాలయ ఆవరణలో జరిగిన సమ్మేళనంలో హిందూ ధార్మిక బాధ్యులు మహేషానందస్వామి, సాయిరాం, కార్తీక్, సింహపురి జోనల్ ధర్మప్రచారక్‌లు పాల్గొని ప్రజలలో ధార్మిక, సామాజిక చైతన్యంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పెద్దఎత్తున ఊరేగింపు చేపట్టారు. అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా సెక్రటరీ మారేళ్ళ బ్రహ్మారెడ్డి, వంటేరు రాకేష్‌లతో పాటు మండలంలోని 17 పంచాయతీల భజన బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ సియంగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలి



**కావలి రూరల్, నవంబరు 14 ప్రభాతవార్త** ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం పంచాయతీలో 12,24,254 రూపాయలతో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. కావలి రూరల్ మండలం చెన్నాయపాళెంలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' అనే కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుంటూ ఇంకా ఏమైనా సమస్యలు వుంటే తెలియజేస్తే కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యలు సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పంచాయతీ సచివాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. ఒక చిన్న పంచాయతీలోనే దాదాపు 12 కోట్ల రూపాయలు పై చిలుకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు అందజేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో కూడా జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితే ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. అందుకే మరలా సియంగా జగన్మోహన్‌రెడ్డిని, కావలి నియోజకవర్గం ఇంకా అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, కావలి మండల జెసిఎస్ కన్వీనర్ నాగన్నగారి శ్రీనివాసులు, ఎపివో కాంతారావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నీవే జగనన్న బోర్డులు ఆవిష్కరణ



**అల్లూరు, నవంబరు 14 ప్రభాతవార్త** అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని సచివాలయం 3 ప్రాంగణంలో మంగళవారం మా నమ్మకం నీవే జగనన్న బోర్డుల ఆవిష్కరణ కార్యక్రమాన్ని కమిషనర్ ఫణికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా వైసిపి నగర అధ్యక్షుడు దండా కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు నీలం సాయికుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీలం సాయికుమార్ మాట్లాడుతూ అల్లూరు సచివాలయం 3 పరిధిలో దాదాపు 1100 కుటుంబాలకు 20 కోట్ల రూపాయలు నగదు రూపంలో వారివారి ఖాతాలలో జగనన్న ప్రభుత్వం నవరత్నాల పథకాల ద్వారా జమ చేయడం జరిగిందన్నారు. వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను ఇంటింటికి అందజేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలని కోరారు. అనంతరం దండా కృష్ణారెడ్డి మాట్లాడుతూ నాయకులతో పనిలేకుండా వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమన్నారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా, ప్రతాప్‌కుమార్‌రెడ్డిని శాసనసభ్యునిగా గెలిపించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ పి.సుజాత, వైసిపి నేతలు బత్తుల భక్తవత్సలరెడ్డి, మేడా నిరంజన్‌రెడ్డి, కరవళ్ళ రాఘవరెడ్డి, మేడా శ్రీనివాసులురెడ్డి, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అల్లూరులో గ్రంథాలయ వారోత్సవాలు



**అల్లూరు, నవంబరు 14 ప్రభాతవార్త** అల్లూరు బాపూజీ పార్కు నందు వున్న గ్రంథాలయంలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాలను లైబ్రేరియన్ కోటేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరు సుబ్బయ్య బడి విద్యార్థులు గ్రంథాలయానికి విచ్చేశారు. లైబ్రేరియన్ కోటేశ్వరి మాట్లాడుతూ ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బయ్య బడి ఉపాధ్యాయులు పి.చెంచయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**అనుమసముద్రంపేట, నవంబర్14, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని కస్తూరీభాగాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్స్‌పాల్ శ్రీలక్ష్మమ్మ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈసందర్భంగా జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలామలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థినిలు గాంధీజీ, నెహ్రూ, ఆంధ్రకేసరి, మదర్‌థెరిస్సా వేషధారణలో అలరించారు. బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థినిలు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేజర్లలో 56వగ్రంథాలయ వారోత్సవాలు



**చేజర్ల, నవంబర్14, ప్రభాతవార్త :** చేజర్లలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భారత తొలిప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా గ్రంథాలయ అధికారి కల్పన మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులు ఉన్నత చదవులు అధిరోహించాలంటే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు 14నుండి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో దేవతి సుబ్బారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి మాట ఇచ్చాడంటే మడమ తిప్పడు



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** పాదయాత్రలో ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని ప్రభుత్వంలోకి రాగానే వాటన్నింటికీ విముక్తి కలిగించేలా మానిఫెస్టో ఏర్పాటు చేసి 99 శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని నేతలు అన్నారు. కోవూరులోని మైథిలీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన వైసీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నా ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత కలిగిన వారి ఇంటి ముంగిటికే అందజేసిన ఘనత ఆయనదే అన్నారు. ముఖ్యమంత్రి మాట ఇచ్చాడంటే ఎన్ని ఇబ్బందులు ఎదురైనా దానిని నెరవేర్చడంలో ఆయన దిట్ట అన్నారు. నాడు-నేడు పథకం ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేసిన ఘనత ఆయనదేనన్నారు. గతంలో పింఛన్ రావాలంటే గంటల కొద్దీ పంచాయతీ కార్యాలయంలో ఎండలో వేచి ఉండాల్సిన పరిస్థితి దానికి భిన్నంగా 1వ తేది వేకువజామునే తలుపు తట్టి మరీ పింఛన్ అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి లెక్కలేనన్ని హామీలు ఇచ్చినా వాటిలో ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. అందుకే ప్రజలు ఆ పార్టీని తరిమి కొట్టారన్నారు. మరలా ఎన్నికలు వచ్చే సరికి తాము చెప్పిన హామీలను మార్చి మరలా ప్రభుత్వంలోకి రావాలని కలలు కంటున్నారని, అవి కలలు గానే మిగిలి పోతాయన్నారు. ప్రజలు ఇప్పటికే ఈ రాష్ట్రానికి మరలా జగన్‌మోహన్‌రెడ్డిని, కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేస్తున్న ప్రసన్న కుమార్‌రెడ్డి గెలిపించుకోవాలని నిర్ణయించుకున్నారన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల పరిపాలనలో 2.75 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజల ముంగిటికే చేర్చిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. అనంతరం స్థానిక శాంతినగర్‌లోని 3వ సచివాలయంలో సంక్షేమ పథకాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ కన్వీనర్లకు పార్టీ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, నేతలు చిరంజీవి, కె. ప్రసాద్, శ్రీధర్, అంజన్‌రావు, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, భాస్కర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, సుధీర్, జుబేర్ బాషా, వేమారెడ్డి శైలేంద్రరెడ్డి, పెద్దసంఖ్యలో నేతలు ఉన్నారు.

## సంగం మండలం బిజెపి అధ్యక్షుడిగా కొండారెడ్డి



**సంగం నవంబర్ 14 ప్రభాతవార్త** సంగం మండలం బిజెపి పార్టీ నూతన అధ్యక్షులుగా దువ్వూరుకు చెందిన సూరి కొండారెడ్డిని నియమిస్తు జిల్లా పార్టీ అధ్యక్షులు వంశీదర్‌రెడ్డి ప్రకటించారు. సంగం ఇరిగేషన్ బంగ్లాలలో జరిగిన సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మి, బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కాలమ్ బుజ్జిరెడ్డి, బిజెపి కిసాన్‌మోర్చ జిల్లా అధ్యక్షులు చేవూరు వినయ్‌నారాయణ సమక్షంలో జిల్లా అధ్యక్షులు కొండారెడ్డికి కండువాప్పి బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మండల పార్టీ నూతన అధ్యక్షులు సూరి కొండారెడ్డి మాట్లాడుతు క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనకు ఈబాధ్యతలు అప్పగించినందుకు జిల్లా అధ్యక్షులు వంశీదర్‌రెడ్డికి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి ఆంజనేయరెడ్డికి, కాకు విజయలక్ష్మికి, జిలాస్థాయి నాయకులందరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో బాలల దినోత్సవం



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త** నేటి ఆధునిక కాలంలో పిల్లలు శారీరకంగా మానసికంగా ఉండాలని ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని మంచి పద్ధతులు అవలంభించాలి దేశానికి ఉపయోగపడాలని ఎన్‌డిసిసి బ్యాంకు మేనేజర్ నాగరాజు సూచించారు. బాలల దినోత్సవాన్ని కి ముఖ్య అతిధులుగా పాల్గొన్న సందర్భంగా గోపాలకృష్ణయ్యస్కూల్‌లో ఆయన మాట్లాడారు. తల్లిదండ్రులును పూజించాలని, పెద్దలను గౌరవించాలని సూచించారు. సాంప్రదాయాలు, సంస్కృతులు తెలుసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాలలో చిన్నారులకు రైమ్స్, పద్యాలు, పాటలు, రాష్ట్రాలపేర్లు, తెలుగునెలల పేర్లు, తదితర పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ నూలనూతలశ్రీదర్ చిల్డ్రన్స్‌డే గురించి వివరించారు. సురేఖ, గిరిజ, విజయలక్ష్మి, అనిత, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శివాలయంలో కార్తీకమాస పూజలు



**బుచ్చి నవంబర్ 14 ప్రభాతవార్త** కార్తీకమాసం ప్రారంభం కావడంతో బుచ్చిరెడ్డిపాళెం శివాలయంలో భక్తులు పెద్దఎత్తున తరలి వస్తున్నారు. అర్చకులు ఫణికుమార్ గురుకుల, సురేష్‌స్వామి పరమేశ్వరుడికి ప్రత్యేక పూజ లు చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్తీకమాసం పుస్కరించుకొని శ్రీగంగా అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరుడి సన్నిధిలో స్వామి వారికి ప్రత్యేకాభిషేకా లు, పూ జలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## నకిలీయాప్‌లపై జాగ్రత్త వహించాలి



**కోవూరు నవంబర్ 14 ప్రభాతవార్త** విలాసాలకు ,మద్యపానంకు, బానిస అయిన ఇద్దరు యువకులు ప్రాంక్‌పేంమిట్ అనే నకిలీ యాప్ ద్వారా పెట్రోల్ బంకులలోని చిన్నచిన్న షాపులలోను డబ్బులు ఇచ్చినటుగా నకిలీ రిసిపిట్లు చూపిస్తున్న ఇద్దరు యువకులను మంగళవారం రాత్రి నెల్లూరు హరినాదపురంలో అరెస్టు చేసినట్లు కోవూరు సిఐ డి వెంకటేశ్వరరావు తెలిపారు. కోవూరుని సిఐ కార్యాయలంలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు హరినాదపురం ప్రాంతానికి చెందిన వై.సుజిత్, పి.మణి అనే విరువురు యువకులు యూట్యూబ్ ద్వారా ప్రాంక్‌పేమింట్ అనే అప్లికేషన్ డౌన్‌లోడు చేసుకుని వాటి ద్వారా పెట్రోల్ బంకులలోనే చిన్నచిన్న షాపులలోను పేటిఎం ద్వారా, మొబైల్ ద్వారా నగదు స్కాన్ చేసినట్లుగా చేసి ఈ అప్లికేషన్ ద్వారా డబ్బులు చెల్లించినట్లుగా మొబైల్‌లో నకిలీ రసీదు చూపించి మోసం చేసేవారు ఈ మేరకు సోమవారం రాత్రి కోవూరులోని జాతీయ రహదారిలోని ఒ పెట్రోల్ బంకులో పెట్రోల్ పోయించుకొని వారి మొబైల్‌లో నకిలీ రిసిపిట్లు సృష్టించి మోసం చేసి పరారాయ్యారు. ఈ మేరకు పెట్రోల్ బంకు మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇరువురు యువకులపైన కేసు నమోదు చేయడం జరిగిందని అన్నారు. ఈవీరద్దరు యువకులు ఇటీవల పలుషాపులలో 30 వేల వరకు నకిలీ లావాదీలు చేసినట్లు పరిశీలనలో వెల్లడైందని అన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు వ్యాపారస్తులు పెట్రోల్ బంకుల వారు ఇటువంటి ప్రాంక్‌పేమెంట్ విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నగదు మన ఖాతాలో జమ అయినట్లు సౌండ్ వచ్చే పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచిం చారు .ఈకేసులో ప్రతిభ చూపిన కోవూరు ఎస్ఐ రంగనాద్‌గౌడ్, హెడ్‌కానిస్టేబుల్ రషీద్, పోలీసులు మధుసూదనరావు, సునీల్‌లకు జిల్లా ఎస్‌పి అభినందించి వారికి రివార్డులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారని అన్నారు.

## ఉదయగిరి సబ్‌రిజిస్ట్రార్‌గా విజయరాణి




**ఉదయగిరి, నవంబర్14, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్‌రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న పి.వంశీకృష్ణ సాధారణ బదిలీలలో భాగంగా అల్లూరుకు బదిలీపై వెళ్లారని తెలిపారు. ఆయన స్థానంలో ఉదయగిరి సబ్‌రిజిస్ట్రార్‌గా ఐ.విజయరాణి నెల్లూరు రిజిస్ట్రార్ ఆఫీస్ నుండి ఉదయగిరికి బదిలీపై వచ్చారని ఆమె నవంబర్ 15వ తేదీన బాధ్యతలు స్వీకరిస్తారని తెలిపారు. నవంబర్ 15నుండి పూర్తి స్థాయిలో సబ్‌రిజిస్ట్రార్ సేవలు అందుబాటులో ఉంటాయని అవినీతికి తావులేకుండా ప్రజలకు సమయపాలన అందిస్తూ ప్రభుత్వం నిర్దేశించిన ఆదేశాలను విధివిధానాలతో పనిచేస్తానని ఆమె తెలిపారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో భారీ అన్నదానం



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** కావలి పట్టణం కళుగోళమ్మపేటలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసాన్ని పుస్కరించుకొని అమరా బ్రదర్స్ మంగళవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఆలయంలో అయ్యప్పస్వాములకు అన్నసంతర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారస్తులు ఉభయదాతలు అమరా వెంకట సుబ్బారావు, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, ధర్మకర్త దుగ్గిశెట్టి జయచంద్ర, దుగ్గిశెట్టి మాధవి, దుగ్గిశెట్టి నవీన్, మాజీ కౌన్సిలర్ అమరా విజయలక్ష్మి, భవనాసి కృష్ణస్వామి, వాకాటి మాల్యాద్రి, సన్నిబోయిన నారాయణ, మండలి కృష్ణారావు, డాక్టర్ శ్రీరాం మనోహర్‌బాబు, కందిశెట్టి రాఘవేంద్ర, చిల్లర నరసింహారావు, గురజాలరవి, పాల్గొన్నారు.

## సాగునీటిని విడుదల చేసేనందుకు ధన్యవాదాలు



**అల్లూరు, నవంబరు 14 ప్రభాతవార్త** సోమశిల నుండి రైతాంగానికి సాగునీటిని విడుదల చేయడానికి అధికారులు, నాయకులు అంగీకరించినందుకు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి నివాసంలో ఆయన అనుచరులు సమావేశం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కాటంరెడ్డి అనుచ రులు బాలకృష్ణంరాజు మాట్లాడుతూ జిల్లా రైతు సంఘం గౌరవాధ్యక్షులుగా వున్న కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో వినతి పత్రం అందజేసి జిల్లా రైతులకు సాగునీరు విడుదల చేయాలని కోరడం జరిగిందన్నారు. రైతాంగానికి సాగునీటిని విడుదల చేసేందుకు నెల్లూరులో జరిగిన ఐఎబి సమావేశంలో డెల్టా ప్రాంతానికి సాగునీరు విడుదల చేసేందుకు అంగీకరించిన అధికారులు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి అనుచరులు ఎర్రటపల్లి శేఖర్‌రెడ్డి, మాధవరావు, నలగట్ల రామకృష్ణారెడ్డి, ఎరాసు మురళి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## 10 లీటర్ల నాటుసారా స్వాధీనం..వ్యక్తి అరెస్ట్



**కావలి, నవంబరు 14 ప్రభాతవార్త** కావలి సెబ్‌సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు సిబ్బందితో మంగళవారం కావలి ఇందిరమ్మ కాలనీలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. నాటుసా రాయి అమ్ముతున్న కట్టా కళ్యాణ్‌ను అరెస్ట్ చేశారు. అతని వద్ద లభించిన పది లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంద ర్భంగా సిఐ శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ వ్యక్తిపై గతంలో కూడా నాటుసారా అమ్మిన కేసు నమోదైందన్నారు. ఎవరైనా అక్రమంగా నాటుసారా, అక్రమ మద్యం, గంజాయి, పేకాట, కోడి పందాలు తదితర అసాంఘిక నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరికలు చేశారు. ఈ దాడులలో సెబ్ ఎస్ఐ కె.శ్రీధర్, హెడ్ కానిస్టేబుల్ యం.అంకయ్య, కానిస్టేబుళ్ళు శ్రీధర్, ఎన్.ప్రభాకర్‌రావులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ సీజ్



సైదాపురం, నవంబర్ 14, ప్రభాతవార్త మండల పరిధిలోని గులించర్ల గ్రామ సమీపంలో అటవీశాఖ అధికారులు సోమవారం రాత్రి ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు అటవీశాఖ రేంజర్ ఎస్.మాల్యాద్రి మాట్లాడుతూ సమీపంలో ఉన్న అటవీప్రాంతం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తెల్లరాయి తీసుకుని ఓ యార్డులో అన్‌లోడ్ చేసి వస్తున్న ఖాళీ ట్రాక్టర్‌ను పట్టుకుని సీజ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మండలంలో ఉన్న అటవీ భూముల్లో ఎవరైనా తెల్లరాయి తవ్వకాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన బీట్ ఆఫీసర్లు గిరిజాకుమారి, రవిశేఖర్ తదితరులు ఉన్నారు.

## తల్లి, విద్యార్థి ఉమ్మడి ఖాతా తప్పనిసరి



**కోవూరు, నవంబరు 14 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న షెడ్యూల్ కులాలు కాకుండా మిగతా విద్యార్థులు ఈ నెల 28వ తేది లోగా జగనన్న విద్యాదీవెనకు సంబంధించి తల్లి, విద్యార్థి జాయింట్ అకౌంట్ తప్పనిసరిగా తీసుకోవాలని ఏఎస్‌డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో మంగళవారం ఈ విషయమై సంక్షేమాధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థికి గానీ, తల్లికి గానీ ఖాతా ఉంటే తప్పనిసరిగా ఉమ్మడి ఖాతా ఏర్పాటు చేసుకోవాలన్నారు. జాయింట్ అకౌంట్ పూర్తయిన తర్వాత సంబంధిత విద్యార్థులు సచివాలయంలో తమ ఖాతా వివరాలను సమర్పించాలన్నారు. ప్రక్రియ అంతా ఈ నెల 28 తేది లోగా పూర్తికావాలన్నారు. సంక్షేమాధికారులు వెంకట్రావు, నాగరాజు, తదితరులు ఉన్నారు.

## సంక్షేమసారది జగనన్నను మళ్లీ ఆదరించండి



**కలువాయి నవంబర్ 14 ప్రభాతవార్త** రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత కనివిని ఎరుగని రితిలో ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబాన్ని ఆర్థిక బలోపేతం చేశారని రానున్న ఎన్నికలలో సంక్షేమసారథి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ఆదరించాలని జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కు మార్‌రెడ్డి తెలిపారు. కలువాయిలోని సచివాలయం-3 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డి సూచనల మేరకు అనీల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో సంక్షేమపథ కాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం సచివాలయం పరిధిలోని లబ్ధిదారులకు లబ్ధిపొందిన కరపత్రాలు అందజేసి జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ఆదరించాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. నాలుగున్నార సంవ త్సరాం ప్రభుత్వం పాలనలో ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమపథకాల వివరాలను పార్టీ మండల కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ మాదాస్ యజ్ఞపవన్‌లు వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి ఆర్ .లక్ష్మీదేవి, పిఎసిఎస్ అధ్యక్షులు. చల్లా సుబ్బరామిరెడ్డి, వైస్ ఎంపిపి పంగా పెంచలనరసారెడ్డి, సర్పంచ్ పెంచలమ్మ, ఎంపిటిసి విజయమ్మ, కో ఆప్షన్ మెంబర్ షేక్ .రఫీ, సంబంధిత అధికారులు, సచివాలయ సిబ్బంది, గృహసారదులు, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**కలువాయి నవంబర్ 14 ప్రభాతవార్త** కలువాయి మండలంలో ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల నందు మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగురాయపురం ఎస్‌సి నందు ,అదేవిధంగా బివిఎన్‌ఆర్ జడ్‌పిహైస్కూల్ నందు, డాన్ బోస్కో హైస్కూల్ నందు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగురాయపురం పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణా ఆధ్వర్యంలో మాజీ ప్రదానమంత్రి జవహర్‌లాల్‌నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. దేశస్వాతంత్ర పోరాటంలో నెహ్రూ చేసిన సేవలనుఈ సందర్భంగా వారు కొనియాడారు. నెహ్రూకి పిల్ల లు అంటే చాలా ఇష్టమని ఆయన జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ చెంచురత్నం, వద్దెబోయిన చిన చెంచురెడ్డి, ఉపాధ్యాయులు ఆర్‌వి కృష్ణారెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి నూతన శిఖర కలశ ప్రతిష్టాపన



**ఉదయగిరి, నవంబర్14, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని మిట్టపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీ సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి శిఖర కలశ శ్రీ సీతలాంబగమిడి యంత్రముల ప్రతిష్టాపన నిర్వహించారు. ఈ కార్యక్రమం 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరుగునని తెలిపారు. మంగళవారం ఉదయం మంగళవాయిధ్యాల మధ్య స్వామివారిని ఊరేగించి ఊరంతా తోరణ బంధనముల మధ్య వేదమంత్రాలు చదువుతుండగా కంకణధారణ చేసిన దంపతులు యాగశాల నిర్వహణ చేశారు. ఈ కార్యక్రమానికి మిట్టపల్లి గ్రామప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అశేషంగా పాల్గొని శ్రీరామ సీతాదేవి లక్ష్మణ ఆంజనేయస్వామి వారి దర్శనం చేసుకుని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు స్వామివారు సీతాదేవి సమేతంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేదపండితులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాన్ కమ్యూనికబుల్ డిసీజస్‌పై దృష్టి పెట్టాలి




**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** నాన్ కమ్యూనికబుల్ డిసీజస్‌పై దృష్టి సారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య పేర్కొన్నారు. మంగళవారం చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ ఆసుపత్రిలో వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా ఆవగాహన కార్యక్రమాన్ని పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా 50శాతం మంది డయాబెటిస్, హైపర్‌టెన్షన్, హార్ట్‌ఎటాక్, బ్రెయిన్‌స్ట్రోక్, క్యాన్సర్, రోడ్డు ప్రమాదాల వల్లనే ఎక్కువగా మరణిస్తున్నారన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌కేడిఎస్‌పై దృష్టి సారించాలని చెపుతోందన్నారు. ప్రతి ఒక్కరూ రోజుకి కనీసం 30నిమిషాలపాటు నడక, వ్యాయామం చేయడం ఎంతో అవసరమన్నారు. అలాగే పొగాకు ఉత్పత్తులను వాడకూడదన్నారు. తద్వారా ఇలాంటి వ్యాధుల బారినపడకుండా ఉండవచ్చన్నారు. ఎండ్రోకెనాలజిస్ట్ టి సునంద, ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌లు మాట్లాడుతూ మారుతున్న ఆధునిక జీవనశైలిలో చోటు చేసుకున్న మార్పులు, అధిక క్యాలరీలతో కూడిన ఆహారం, ఒత్తిడి, శారీరక వ్యాయామం లేకపోవడం, కోవిడ్ కారణంగా షుగర్ వ్యాధి బాగా తీవ్రతరమైందని, దీనికి అవగాహనతో అడుగేస్తే డయాబెటిస్‌ని నియంత్రించవచ్చని, శరీరంలోని ఇతర ప్రధాన అవయవాలు దెబ్బతినకుండా వైద్యుల సూచనలతో అదుపులో ఉంచుకోవచ్చన్నారు. మధుమేహాన్ని నియంత్రణలో ఉంచాలంటే మొదటది వ్యాయామం, రెండవది ఆహార నియమాలతో కూడిన మితాహారం, మూడోది మందులతో కూడిన చికిత్సలన్నారు. నారాయణలో ఎండోక్రైనాలజీ విభాగం డయాబెటిక్ రోగులకు అన్నిరకాల వైద్యసేవలు అందించేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉందన్నారు. డయాబెటిక్ డే సందర్భంగా ఒక ప్యాకేజీ రూ.4వేలు ఖరీదు చేసే పలురకాల వైద్య పరీక్షలను కేవలం రూ.12వందలకే చేస్తున్నామన్నారు. కంటి పరీక్ష ఉచితమని, ప్రత్యేక న్యూ రోపతి పరీక్ష బయోథెసియోమెట్రి నారాయణలో ఉందని, కేవలం రూ.7500లకే డాక్టర్లు సూచించిన వారికి చేస్తామన్నారు. ఈ ప్యాకేజీ వినియోగించేందుకు ఇతర వివరాలకోసం ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ద్వారా 7331170063 అపాయింట్‌మెంటు తీసుకున్నవారు ఉదయం 8గంటల 30నిమిషాలలోపు సూపర్ స్పెషాలిటీ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని హెల్ప్‌డెస్క్ 9640100555లో తమ అపాయింటుమెంటును నిర్ధారించుకోవాలని తెలిపారు. ఏజిఎం చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ డయాబెటిక్ డే సందర్భంగా నెలరోజులపాటు జిల్లాలోని నగరంతోపాగు కావలి, గూడూరు, ఆత్మకూరు పట్టణాల్లోని పాఠశాలు, వివిధ అసోసియేషన్‌లలో మెడికల్ క్యాంపులు నిర్వహించడమే కాకుండా ఉచితంగా షుగరు, బిపి పరీక్షలు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాసులరెడ్డి, అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వలీ, నారాయణ డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్‌కాంత్, జనరల్ మెడిసన్ విభాగాధిపతి డాక్టర్ చంద్రబాబు వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మా శ్రీధర్‌రెడ్డి అనేలా పనిచేస్తా



**నెల్లూరు నవంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** చరిత్రలో లేనివిధంగా ప్రతిఒక్కరు ఇంటి యజ మాని మా శ్రీధర్‌రెడ్డి అని చెప్పుకునేలా మీ సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రూరల్ నియోజకవర్గంలోని 1వ డివిజనులో బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, రాష్ట్ర పరిశీలకుడు రాచమల్లు శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేని గజమాలతో సత్కరించి, పూలవర్షం కురిం పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికా రంలో లేకున్నా మీ అందరూ నావెంట నడిస్తే కష్టాలు ఉంటాయని తెలిసి కూడా మీరు చూపిస్తున్న అభిమానానికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాలన్నారు. ఇలాగే మీ అందరి ఆశీస్సులు చంద్రబాబు, నాపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని కోరారు. మీలాంటి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ఎమ్మెల్యే అయితే ఎలాగుంటుందో అదేవిధంగా పనిచేస్తానని శ్రీధర్‌రెడ్డి అన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటువేసి చంద్రబాబుని సీఎంని చేసుకుంటే అభివృద్ధి, సంక్షేమ రెండు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు జన్ని రమణయ్య, దొడ్డపనేని రాజానాయుడు, నాయకులు కుడుముల చిరంజీవి, జావిద్, జాన గిరిబాబు, ఓటూరు సురేంద్రయాదవ్, షేక్ కరీముల్లా, రాచూరు జానకిరామయ్య, ప్రసాద్, యనమల శేషు, దొంతు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 56 వ గ్రంధాలయ వారోత్సవాలు



**కలువాయి నవంబర్ 14 ప్రభాతవార్త** కలువాయి మండలంలోని కుల్లూరు, కలువాయి, గ్రంధాలయంలో 56 వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర వ్రహించారు. ఈకార్యక్రమంలో లైబ్రరియన్ సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వక్తలు, చిన్నారులు, గ్రంధాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని భారతదేశ మాజీ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. విద్యార్ధులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతుకుల్లూరు గ్రామ పంచాయితీకి గ్రంధాలయ మంజూరు చేయించి ఈప్రాంతా ప్రజలకు విజ్ఞానం అందించిన ఘనతకుల్లూరు గ్రామ అభివృద్ధి ప్రధాత మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాదరం ,గ్రామ దత్తత స్వీకరణి నళిన మ్మలకే దక్కుతుందని వారు పేర్కున్నారు. గ్రామ ఉపసర్పంచ్ శ్రీనివాసులు, యువకులు, అచ్చుత అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నతోనే సంక్షేమం



**దుత్తలూరు, నవంబర్ 14, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే ఆంధ్ర రాష్ట్రం లోఅభివృద్ధి సాధ్యమౌతుందనీ వైకాపా మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని తెడ్డుపాడు గ్రామ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన ప్రతి వాగ్ధానాన్ని అమలు చేసి, ప్రజారంజక పాలన సాగిస్తున్నారన్నారు. నాలుగున్నర ఏళ్ళల్లో వైకాపా ప్రభుత్వం కోటి 40 లక్షల కుటుంబాలకు, కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా నేరుగా వివిధ సంక్షేమ పథకాలను అందిం చామ న్నారు. ప్రజలకు ఆర్ధికంగా, ఆరోగ్యపరంగా ఓ భద్రతను, నమ్మకాన్ని జగనన్న కల్పించారన్నారు. సచివాలయ పరిధిలో జగనన్న పథకాలకు సంబంధించిన డ్యాస్ బోర్డు ప్రారంభించారు. అనంతరం వైస్సార్ కాంగ్రెస్ పార్టీజెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమములో ఎంపిడిఓ సాయి ప్రసాద్, ఈఓఆర్డి మురళి మోహన్‌రెడ్డి, తెడ్డుపాడు సర్పంచ్ బోయపాటి వెంకటరత్నం, మండల జెసిఎస్ కన్వీనర్ అన్నంరెడ్డి వెంకటేశ్వ ర్లురెడ్డి, సచివాలయ కన్వీనర్లుతాళ్ళూరి రాజమోహన్, మచ్చా నాగేశ్వరరావు, సొసైటి డైరెక్టర్ సురేంద ర్‌రెడ్డి, నాయకులు శ్రీహరినాయుడు, పి, మాల్యాద్రి, చెన్నకేశవులు, శేషం. శ్యామ్యుల్ పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.